**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05.10.2018.**

# మహిళపై దాడి చేసిన కేసులో నిందితునకు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.484/2013 సెక్షన్ 324 ఐ.పి.సి** కేసులో నిందితుడైన చోడవరం గ్రామానికి చెందిన ఆరేపల్లి సాంబయ్య(35)పై నేరం రుజువైనందున ది.05.10.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు నిందితునకు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాది దారురాలైన చోడవరం గ్రామానకి చెందిన ఆరేపల్లి శేషుకుమారి(40) అను ఆమెను గేదను రోడ్డుమీద తోలుకుని ఇంటికి వెళ్ళుతుండగా అటుగా సైకిల్‌పై వస్తున్న పై నిందితుడికి గేదె అడ్డు రావడం వలన ఆమెతో గొడవపడి అక్కడ నుండి వెళ్ళిపోగా ది.14.07.2013వ తేది రాత్రి 09.30 గంటల సమయంలో పై నిందితుడు త్రాగి ఆమె ఇంటికి వెళ్ళి శేషుకుమారిని ఇంటిలోంచి బయటకు రమ్మని భూతులు తిట్టి చెక్కతో అమెపై దాడి చేసి గాయపరచడం జరిగింది.

ఈ క్రమంలో ఫిర్యాది దారురాలైన చోడవరం గ్రామానకి చెందిన ఆరేపల్లి శేషుకుమారి(40) ఇచ్చిన ఫిర్యారు మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్ అడిషినల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఉమర్ గారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా దాడిచేసిన చోడవరం గ్రామానికి చెందిన ఆరేపల్లి సాంబయ్య(35)ను ది.20.07.2013న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి శ్రీ శ్రీకృష్ణ గారు వాదనలు వినిపించగా, చోడవరం గ్రామానికి చెందిన ఆరేపల్లి సాంబయ్య(35)పై నేరం రుజువు కావడంతో 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి.పద్మ గారు, ది.05.10.18న నిందితునకు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---